విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, జనవరి 2023

మానవత్వం చాటుకున్న జొన్నలగడ్డ నిర్మలా

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని పెద్దమట్లగొంది గ్రామానికి చెందిన లింగమయ్య సరస్వతిల రెండో కుమారుడు కార్తీక్ గత నాలుగు నెలల నుండి అనారోగ్యం బారినపడి నందున వైద్యం చేయించుకుంటూ రెండు కిడ్నీలు ఫెయిల్ అయిన విషయం బయటపడింది. కూలీ నాలి పోయి కూడబెట్టిన సొమ్మంతయు వైద్య ఖర్చులకు అయిపోయిందని, ఇప్పుడు చేసేది లేక ఇంట్లో మంచాన వేసుకున్నామని మీడియా ముందు తల్లిదండ్రులు బోరున విలపించిన విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్న జొన్నలగడ్డ నిర్మలాదేవి బుధవారం పెద్దమట్ల గొంది గ్రామంలోని కార్తీక్ కుటుంబానికి ఆర్థిక సహాయం తో పాటు మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించి కుటుంబాన్ని ఆదుకున్నారు.

డాక్టర్ ప్రతాప్ సేవలు ఆదర్శనీయం

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ ఛైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ నిరంతర సాహితీ, సామాజిక సేవలు ఆదర్శనీయమని డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కరరెడ్డి అన్నారు. కళాఉత్సవ్ ప్రచార పత్రాలను బుధవారం తన స్వగృహంలో కోగటం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వి. రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ పాల్గొన్నారు.

19న కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: 19న ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కానిస్టేబుల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని యువత సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని పలుకోచింగ్ సెంటర్లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహించడంతో ఎన్నో సంవత్సరాల నుండి ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకుంటున్న కానిస్టేబుల్ అభ్యర్థులుకు ఊతమిస్తుందన్నారు. సమాచారం కోసం 9052515470, 9160533708, 872342561 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, నగర అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు శ్రీకాంత్, లిఖిల్ సాయి, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 23వ తేదీన జరుగు ఉచిత మెగా వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్లను ఉరవకొండ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ఉరవకొండ చుట్టు పక్కల గ్రామాల వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహణకు స్పాన్సర్లుగా చందా కేశన్న, కొమ్మసాని బాలచంద్ర, సప్తగిరి మల్లికార్జున తమ సేవలను అందిస్తున్నారు. క్లబ్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి నజీర్, క్లబ్ సభ్యులు సి నాగేశ్వరరావు, బాలచంద్ర పాల్గొన్నారు.

వైభవంగా జాతర

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధర గట్ట గ్రామంలో బుధవారం ఊరు దేవత(జాతర) అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవమ్మ దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. బుధవారం తెల్లవారుజామున అమ్మవారి దేవ రపోతును బలి ఇచ్చారు. అనంతరం ప్రతి ఇంటి నుండి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రతి ఇంటికి బంధువులు రావడంతో గ్రామం సందడిగా మారింది. దేవమ్మ ఆలయంలో ప్రభుత్వ విప్‌కాపు రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, తాలూకా వాల్మీకి సంఘాధ్యక్షులు బండి కిష్టప్ప, ఉరవకొండ రూరల్ సీఐ శేఖర్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, హనుమంతు రెడ్డి, కేసప్ప, సర్పంచ్ యోగేశ్వర్ రెడ్డి, ఎంపీపీ పద్మచంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీసీకి అభినందనలు

విశాలాంధ్ర- జె ఎన్ టి యు ఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జింక రంగ జనార్ధన్ బాధ్యతలు తీసుకుని రెండు సంవత్సరాలు విజయవంతమైన పరిపాలన అందించినందుకు అనుబంధ కళాశాల ఓటిపిఆర్ఐ డైరెక్టర్ ఆచార్య బి దుర్గాప్రసాద్ , అధ్యాపక బృందం బుధవారం పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధ నేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కాదలురులో గడప గడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని కాదాలురు గ్రామ పంచాయతీలో బుధవారం సర్పంచ్ లీలావతి, ఎంపిటిసి అనిత అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఛైర్మన్ కాపు భారతిలు ముఖ్యఅతిథులుగా హాజరైయారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ కాదలురు గ్రామంలో ఉత్సాహంగా సాగింది. కాపు రామచంద్రారెడ్డి గ్రామాల్లో పర్యటించగా ప్రజాప్రతినిధులు, అధికారులకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మండల ఎంపిడిఓ భాస్కర బాబు, మండల రెవిన్యూ అధికారి రామాంజినేయులు, ఎస్సై రామక్రిష్ణారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ భోజ్ రాజ్ నాయక్, మండల కన్వీనర్ వన్నూర స్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్ర నాథ్ రెడ్డి, సర్పంచ్లు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మల్లికార్జున, రాళ్ల తిమ్మరెడ్డి, కల్యం నాగారాజు, పరమేశ్వర, బొమ్మన్న, పెద్ద అంజనేయ, ఎంపీటీసీ సభ్యులు శివలింగ, ముక్కన్న, మండల వైసిపి నాయకులు రహంతుల్ల, గంగిరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఖాసీంపిరా, వెంకటరెడ్డి, ఓంకార్, లోకేష్, అంజిరెడ్డి, గ్రామ సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ప్రిలిమినరి పరీక్షలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: జిల్లాలో 22 నుండి జరుగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్షల నేపథ్యంలో బుధవారం జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప స్థానిక జె ఎన్ టి.యుపరీక్ష కేంద్రం ,గుత్తి స్ట్రాంగు రూంలను పరిశీలించారు. అనంతపురం జేఎన్టీయూ పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లు పరిశీలించాక ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 22 వ తేదీన ఉదయం 10 గంటల నుండీ మధ్యాహ్నం ఒంటి గంట వరకు కానిస్టేబల్ ఉద్యోగాల ప్రిలిమినరి పరీక్షలు ఉంటాయి. అనంతపురం, గుత్తి కేంద్రాలుగా మొత్తం 47 ఉన్నాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాలకు చెందిన 24055 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల సమయం కంటే ముందు గంట నుండీ అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తాం. ఎలాంటి ఎలెక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురాకూడదన్నారు. అనంతపురం రీజినల్ కో ఆర్డినేటర్ గా అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, గుత్తి రీజినల్ కో ఆర్డినేటర్ గా గుంతకల్లు డీఎస్పీ యు.నరసింగప్ప, రాయలసీమ కో ఆర్డినేటర్ గా డీఎస్పీ సీ.ఎం గంగయ్య పర్యవేక్షించనున్నారని తెలిపారు .ఎలాంటి అక్రమాలకు తావులేకుండా అనంత పురం, గుత్తి సెంటర్ల వద్ద డీఎస్పీ స్థాయి అధికారి నేతృత్వంలో 10 ఫ్లైయింగ్ స్క్వాడ్ లు పర్యవేక్షించ నున్నాయి. అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, ఎ.హను మంతు డీఎస్పీలు ఎస్ మహబూబ్ బాషా, సి.ఎం.గంగయ్య, ఒన్ టౌన్ సి.ఐ రవిశంకర్ రెడ్డి, వెళ్లారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో బుధవారం ఎఐటియుసి అనుబంధం హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఓట్ల కోసం హమాలీ కార్మికులను ఉపయోగించుకొని వారి సంక్షేమాన్ని గాలికి వదిలేశారని విమర్శించారు. హమాలీ కార్మికుల సమస్యలపై 29,30,31 తేదీల్లో తిరుపతిలో జరగబోవు 3 వ రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు రాజేష్ గౌడ్ ,హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,జిల్లా అధ్యక్షుడు మహేష్ ,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈశ్వరయ్య , ఆటో యూనియన్ నగర అధ్యక్షుడు రమేష్,హమాలీ యూనియన్ నాయకులు నారాయణ,చితంబరి,దాసు,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

పట్టణాలో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలి

లాక్షా ఎనభై చాలదు 5 లక్షలు ఇవ్వాల్సిందే

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్.

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: జగనన్న ఇళ్ళ నిర్మాణానికి సెంటు స్థలం చాలదని గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలని, టిడ్కో ఇళ్ళు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు స్వాధీన పరచాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రెండవరోజు ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములు పలువురు నాయకులు కార్యకర్తలు 10 వ డివిజన్ పరిధిలో పర్యటించారు. ఈ నేపథ్యంలో జగనన్న ఇళ్ళు,టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో కలసి ఇళ్ళ నిర్మాణాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. టిడ్కో ఇళ్ళు, జగనన్న ఇళ్ళ లబ్ధిదారులు తమ స్వదస్తూరితో సీపీఐ నాయకులు అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాల్లో సుమారు 30 లక్షల మందికి జగనన్న ఇళ్ళు మంజూరు చేసిందే గాని నిర్మాణాలు చేపట్టడంలో ఘోరంగా విఫలయ్యారని విమర్శించారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణం గత ప్రభుత్వం 80 శాతం పూర్తి చేస్తే వైసీపీ ప్రభుత్వం నాలుగేళ్లు గడుస్తున్నా మిగిలిన 20 శాతం పనులు పూర్తి చేయకుండా లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఏపి పాలకులను తూర్పారబట్టారు. జగనన్న ఇళ్ళకు కేంద్రం ఒక లక్ష యాభై వేలు ఇస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం 30 వేల రూపాయలు కలిపి మొత్తంగా ఒక లక్ష ఎనభై వేల రూపాయలు ఇస్తున్నారని ఇళ్ళ నిర్మాణానికి ఆసొమ్ము చాలదని అసహనం వ్యక్తం చేశారు. ఒక లక్షా ఎనభై వేలతో పేదవాళ్ళు ఇల్లు ఎలా నిర్మించుకుంటారని రాష్ట్ర ప్రభుత్వం యొచించాలన్నారు. జగనన్న ఇళ్ళ లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆక్రమంలోనే పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3. సెంట్లు లబ్ధిదారులకు ఇవ్వాలని సూచించారు. సెంటు స్థలంలో జగనన్న ఇళ్ళు నిర్మించుకోవడం బాధితులకు కష్టతరమని పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జగనన్న ఇళ్ళకు ఇస్తున్న లక్షా ఎనభై వేలు చాలదని దీంతో వాలెంటీర్లు మధ్య దళారీలుగా ఏర్పడి జగనన్న ఇళ్ళ స్థలాలు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. జగనన్న ఇళ్ళ నిర్మాణాలకు ఇసుక, సిమెంటు ఉచితంగా ఇవ్వాలన్నారు. టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులు ఇప్పటికే 500 నుండి 12,500,25 వేలు,50 వేలు ప్రభుత్వానికి డిపాజిట్ చేశారని గుర్తు చేశారు. టిడ్కో ఇళ్ళు, జగనన్న ఇళ్ళకు ముందస్తుగా తాగునీటి సౌకర్యం,విద్యుత్ సరఫరా, రోడ్ల నిర్మాణం, పారిశుద్ధ్యం, చెత్త సేకరణ తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

నగర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ళ కేటాయింపుల్లో పూర్తిగా విఫలమైందని సాక్షాత్తు మంత్రులు శంకుస్థాపనలు చేసినా ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదని ఘాటుగా విమర్శించారు. అర్బన్ నియోజక వర్గ ప్రజలకు కామారుపల్లి లే అవుట్ లో సుమారు 6 వేల మందికి జగనన్న స్థలాలు కేటాయించారని అయితే నిర్మాణాలు జరుగలేదని ఎద్దేవా చేశారు. కొడిమి గ్రామ పరిధిలో జగనన్న ఇళ్ళ స్థలాలపై కోర్టులో వ్యాజ్యం దాఖలు కావడంతో మారో 6 వేల మంది లబ్దిదారులు సందిగ్ధంలో పడ్డారన్నారు. సంక్రాంతి పండుగ నాటికి జగనన్న ఇళ్లను ప్రారంభిస్తామని సాక్షాత్తు రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ మంత్రి జోగి రమేష్ ప్రగల్భాలు పలికారని అనేక ప్రాంతాల్లో ఇప్పటివరకు ఒక్క ఇటుక పెల్ల పెట్టిన పాపాన పోలేదని విరుచుకు పడ్డారు. వ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ,నగర సహాయ కార్యదర్శి అలిపిర, కార్యవర్గ సభ్యులు బంగారు బాష,ఎల్లుట్ల నారాయణస్వామి,మున్నా,చాంద్ బాషా, రమేష్,రాజు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: జగనన్న ఇంటి పథకం వేగవంతం చేయాలని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వినాయక సర్కిల్ నందు పోస్టర్లను విడుదల చేశారు. జగనన్న ఇంటి స్థలాలు రెండు సెంట్లు కేటాయించి, నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అధికార వైసిపి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 3 సంవత్సరాల 6నెలలు అయినప్పటికీ నేటి వరకు జగన్ అన్న ఇల్లు ఇంకా నిర్మాణ దశలోనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ తాలూకా సహాయ కార్యదర్శి గురు స్వామి, సిపిఐ నాయకులు నరసింహులు, దుర్గన్న, చిన్న వీర, అంజి, తిప్పేస్వామి, అయిషా, సుజాత, అనిత తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో మౌలిక వసతులు లేక లబ్ధిదారులు. తీవ్ర.ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి అన్నారు. బుధవారం కూడేరు లోని జగనన్న కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం అందించే లక్ష్యా 80వేల రూపాయలు ఏ మూలకు సరిపోదని, వెంటనే ఐదు లక్షలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ తాలూకా కార్యదర్శి మల్లికార్జున, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, సిపిఐ తాలూకా సహాయ కార్యదర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు రమణ, సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, సహాయ కార్యదర్శి కాసిం పీరా, మల్ల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల వినతిని తిరస్కరించి వెనుతిరిగిన కలెక్టర్

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు 1 లక్ష 80 వేలు ఏమాత్రం సరిపోదని సీపీఐ నాయకులు బుధవారం జగనన్న కాలనీలో 11 లక్షలతో పూర్తి చేసుకున్న లబ్ధిదారి ఇంటి ప్రారంభానికి వచ్చిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నూతన ప్రారంభోత్సవ నిర్మాణం దగ్గర సీపీఐ నాయకులు ప్రజా సమయ్యల వినతి పత్రాన్ని ఇచ్చేందుకు గంటసేపు వేచి ఉన్న సిపిఐ నాయకుల వినీతిని తిరస్కరించి ప్రారంభించకుండానే వెనుతిరిగి వెళ్ళిపోయింది. జగనన్న నూతన నివాసం వద్ద సిపిఐ నాయకులు వినతి పత్రాన్ని గోడకు అతికించి నిరసన చేపట్టారు. సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి,సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఇంటికి ఇచ్చే లక్షా ఎనభైవేల రూపాయాలు ఏమాత్రం సరిపోవడం లేదని ప్రజా సమస్యల వినతిని జిల్లా కలెక్టర్ కి ఇవ్వడానికి వస్తే వినతిని తిరస్కరించి నూతన ఇంటి ప్రారంభించక ముందే వెనుతిరిగి వెళ్లిపోవడం శోచనీయమన్నారు. గౌరవప్రదమైన కలెక్టర్ గారు ప్రజా సమస్యలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సిపిఐ పార్టీగా వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యావంతులైన మీరే ప్రజల సమస్యలు పట్టించుకోకపోతే ఇంకెవరు పట్టించుకుంటారని ప్రశ్నించారు. జగనన్న ఇంటి నిర్మాణానికి వాడుతున్న ఇసుక,స్టీల్ ధరలతో పాటు కూలీల ధరలు పెరిగిపోవడంతో ఇంటి నిర్మాణాలు ముందుకు సాగడం లేదన్నారు. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర,సీపీఐ నాయకులు మల్లయ్య,పుల్లయ్య,నాగేంద్ర,ఏఐఎస్ ఎఫ్ నాయకులు వేణు,వెంకట్ నాయక్ ,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫెర్రర్ నిలువెత్తు విగ్రహం వెంటనే పునఃప్రతిష్టించాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: దళిత, గిరిజన, బహుజన, పేద ప్రజల కారుణ్యమూర్తి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నిలువెత్తు విగ్రహాన్ని ఈ నెల 20 లోపు జిల్లా కలెక్టరేట్ ఎదుట యథా స్థానంలో పునఃప్రతిష్టించాలని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు డిమాండ్ చేశారు. ఫెర్రర్ విగ్రహ ప్రతిష్ఠ పోరాట కమిటి, దళిత, గిరిజన సంఘాల నాయకులు కేశవ నాయక్,నారాయణ స్వామి, బంగి నాగేంద్ర, విశ్రాంత ఎస్సై శ్రీరాములు, హరి తదితరులతో కలసి శ్రీరాములు బుధవారం లలితకళా పరిషత్ లో మీడియాతో మాట్లాడారు. విగ్రహం ఏర్పాటు చేసేంత వరకు సీపీఐ పోరాటం ఆగదని శ్రీరాములు తేల్చి చెప్పారు.

సంక్షేమాన్ని చూసి ఓర్వలేకపోతున్న టీడీపీ, జనసేన

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం గడేకల్ గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ నియోజకవర్గా మాజీ ఎమ్మెల్యే, ఇంచార్జ్ వై.విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విచ్చేసినటువంటి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి శ్రీ భీమలింగేశ్వర దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి గడప గడపకు వెళ్లి వివిధ పథకాలు ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఆధ్వర్యంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ కరణం పుష్పావతి భీంరెడ్డి, జడ్పిటిసి హనుమంతు, వైయస్సార్సిపి నాయకులు కరణం భీమిరెడ్డి, పంపావతి, ఎమ్మార్వో బ్రహ్మయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపిఎం ఆంజనేయులు, సర్పంచ్ సుశీల, ఎంపీటీసీలు ఓబులేష్, తిమ్మరాజు, సర్పంచులు కేశన్న, దేవరాజ్, రాజశేఖర్, ఉప సర్పంచ్ పార్వతి, కుల్లాయి స్వామి, వైసిపి నాయకులు హంపయ్య, ప్రసాద్, మాల్యం ఎర్రన్న, ప్రతాప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, సురేష్ యాదవ్, తిమ్మాపురం రాముడు, దేశాయి సిద్ధార్థ, మాళాపురం రామాంజనేయులు, గాజుల మల్లాపురం వెంకటేశు, వన్నారెడ్డి, గిరిబాబు, ఎర్రిస్వామి, మాధవరెడ్డి, లింగన్న, గోపాల్, గోవింద్ రెడ్డి, సెక్రెటరీ సోమయ్య అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ు పాల్గొన్నారు.

ప్యాకేజీ సంస్కృతి మాకు లేదు

మంత్రి ఉషశ్రీకి సీపీఐ ప్రతిసవాల్

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: శాసన సభ్యురాలుగా ఎన్నికైన ఎన్నికైనప్పటినుండి నియోజకవర్గం ఎలాంటి అభివృద్ధి చేయకుండా మంత్రి ఉషాశ్రీ మాత్రం కోట్లాది రూపాయలు ఆస్తులను కూడా పెట్టారని సిపిఐ నాయకులు మండిపడ్డారు బుధవారం కళ్యాణదుర్గం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప నియోజకవర్గం విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రజ్యోతి, ఈనాడుల్లో మంత్రి భర్త పేరున 160 ఎకరాల భూమి, మున్సిపాలిటీ పరిధిలో 2019 వ సంవత్సరం నుండి ఇళ్ల స్థలాల లేఔట్లు మరియు ఇసుక అక్రమ రవాణావిషయంలో రకరకాలుగా కథనాలు వచ్చాయని, దీనిపై సిపిఐ ఆధ్వర్యంలో సిబిఐ, ఈడి విచారణ జరగాలని పత్రికా సమావేశంలో తాము డిమాండ్ చేశామన్నారు దీనికి మంత్రి తమ వైపు ప్రతిదాడి చేయడం గుడ్డురంగా ఉందన్నారు. ప్రతిపక్షాల ఆరోపణలపై మంత్రి సిద్ధంగా ఉందా. పై వాటిలో నిజంగా మంత్రి ఎలాంటి అవినీతికి అక్రమాలకు పాల్పడ లేదంటే సిబిఐ, ఈడి దర్యాప్తుకు అంగీకరించి తన నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. శాసన సభ్యురాలుగా ఎన్నికైనప్పటినుండి మంత్రి పదవి వచ్చినప్పటి నుండి మున్సిపాలిటీ పరిధిలోనే అనధికారిక లేఅవుట్లలో మునిసిపాలిటీకి ఎంత భూమి కేటాయించారు చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ ఒక్కటే చాలు మీకు ఎంత ప్యాకేజీ ముట్టిందో తెలియ జేస్తుందన్నారు. నియోజకవర్గంలో ని ఇసుక రీచ్ల నుండి ఎంత ఇసుక తరలి వెళ్ళిందో ఏ వాహనాల్లో వెళ్లిందో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కుందుర్పి కంబదూరు మండల కార్యదర్శి శివలింగప్ప తిరుపాల్ తాలూకా కార్యవర్గ సభ్యులు మహేష్ రవి ఏ ఐ వై ఎఫ్ నాయకులు విరుపాక్షి పాల్గొన్నారు.

ఎంపీడీవో కు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ఎంపీడీవో అమృతరాజుకు జిల్లా పరిషత్ లో అకౌంటెంట్ ఆఫీసర్ గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా పరిషత్తు సీఈవో ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం ఉరవకొండ ఎంపీడీవో కార్యాల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అమృత్ రాజును అభినందిస్తూ సన్మానం చేశారు.

జిల్లా కలెక్టర్‌కు ఏఐఎస్ఎఫ్ వినతి

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని జగనన్న కాలనీలో పర్యటించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కి బుధవారం ఏఐ ఎస్ ఎఫ్ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నియోజవర్గం అధ్యక్ష కార్యదర్శులు వేణు, వెంకట్ మాట్లాడుతూ గుంతకల్ పట్టణంలో ఉన్నటువంటి బిసి బాలుర గృహం కు సొంత భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వినోద్ కుమార్ ,పట్టణ సహాయ కార్యదర్శి అఖిల్ పాల్గొన్నారు.

జీ తెలుగు లో సరికొత్త కథాంశంతో 'శుభస్య శీఘ్రం'

విశాలాంధ్రబ్యూరోఅనంతపురం : ఎప్పటికప్పుడు సరికొత్త కంటెంట్ తో భిన్నమైన సీరియల్స్ తో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న 'జీ తెలుగు'. ఛానల్ కొత్తదనం నిండిన కామెడీ, డాన్స్, సింగింగ్ షోలు, ఆసక్తికర మలుపులతో సాగుతున్న సీరియల్స్ టెలివిజన్ రంగంలో దూసుకుపోతోందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి చెప్పారు. అదే ఉత్సాహంతో నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఇప్పుడు 'శుభస్య శీఘ్రం' అంటూ మరో కొత్త సీరియల్ తో ప్రేక్షకుల ముందుకి రాబోతోందన్నారు. ఇది ఆర్థిక అసమానతలు, ఆత్మాభిమానం మధ్య జరిగే సంఘర్షణగా తెరకెక్కుతున్న ప్రేమకథ అన్నారు. మహేష్ బాబు- కృష్ణప్రియ ప్రధాన పాత్రలలో నటించిన 'శుభస్య శీఘ్రం' ఈ నెల 23 నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు ప్రసారం కానుందని చెప్పారు.

దొంగ అరెస్ట్

విశాలాంధ్ర-గుంతకల్లు : అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగను పోలీసులు అరెస్ట్ చేశారు 13 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం గుంతకల్లు డిఎస్పి నర్సింగప్ప ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రామసుబ్బయ్య మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలోని అన్వేష్ నగర్ కు చెందిన జి బసవన్న గౌడ్ కుమారుడు నరేంద్ర రెడ్డి గా గుర్తించామన్నారు. హనుమాన్ సర్కిల్ లో వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ అంజనప్ప ఎస్సై తిరుపాల్, సిబ్బంది అరెస్టు చేయడం జరిగిందన్నారు టూ టౌన్ సీఐ గణేష్, ఎస్సై మురారి ,ఏ ఎస్సై తామస్ దేని సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జయంతి

విశాలాంధ్ర -శింగనమల: మండల కేంద్రంలోని సొసైటీ ఆవరణంలో శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జయంతి వేడుకలు సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన, శ్రీరామ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పట్నం నగేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో పార్టీలకతీతంగా సమన్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తమ అకౌంట్ ల యందు జమ అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 19, జనవరి 2023

వేమన జయంతోత్సవ ఏర్పాట్ల పరిశీలన

విశాలాంధ్ర-కదిరి: గాండ్ల పెంట మండల పరిధిలో కటారుపల్లిలో యోగివేమన జయంతోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ బుధవారం పరిశీలించారు. గురువారం జరగనున్న యోగివేమన జయంతోత్సవాల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్.కె.రోజా హాజరు కానున్నట్లు కలెక్టర్ తెలిపారు.గురువారం ఉదయం మదనపల్లి నుంచి బయలుదేరి 07:30 గంటలకు కదిరికి చేరుకుని కదిరి పట్టణంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోనున్నా అనంతరం కదిరి నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు గాండ్లపెంట మండలంలోని కటారుపల్లిలో జరిగే యోగివేమన జయంతోత్సవాల్లో మంత్రి పాల్గొననున్నారన్నారు. భోజన విరామం తర్వాత కటారుపల్లి నుంచి బయలుదేరి నగరికి మంత్రి వెళ్లనున్నారు తెలిపారు.

పర్యావరణానికి పొంచి ఉన్న పెనుముప్పు

విశాలాంధ్ర-పుట్టపర్తి: పర్యావరణాన్ని కాపాడుకోకపోతే భవిష్యత్తులో పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందని గ్రీన్ భారత్ ఫౌండేషన్ చైర్మన్ శంకర్ నారాయణ పేర్కొన్నారు. బుధవారం సాయి ఆరామం అతిథి గృహంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, తమ సంస్థ గోరంట్ల చిలమత్తూరు తదితర మండలాల్లో పర్యావరణ పరిరక్షణపై పని చేస్తున్నామన్నారు. తాను వృత్తి రీత్యా ఉపాధ్యాయుడు అయినా 30 ఏళ్లుగా పర్యావరణం పై పనిచేస్తున్నామన్నారు. రాబోయే పదేళ్లలో భావితరాల వారు ప్రాణవాయువును కొనే పరిస్థితి రాకుండా అందరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలన్నారు. ఇలాగే చెట్లను, అడవులను నాశనం చేస్తే దగ్గరలోనే పర్యావరణానికి పెనుముప్పు పొంచి ఉందన్నారు. తాము జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ తో కలిశామని మీ లక్ష్యం గొప్పదని తమ వంతు సహకారం అందిస్తామన్నారు. జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో మొక్కలు విరివిగా నాటడం, వాటి పరిరక్షణకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ హరిత విప్లవానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలను అన్ని వర్గాల ప్రజలను ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. మరో ప్రముఖ పర్యావరణ పరిరక్షకుడు డాక్టరు భాస్కర్ నాయుడు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన శంకర్ నారాయణ లెక్కల మాస్టారు కాస్త మొక్కలు మాస్టారుగా మారడం అభినందనీయమన్నారు. ప్లాస్టిక్ వాడటం నివారణకు ప్రకృతి పరిరక్షణకు గ్రీన్ భారత్ సహకారం అందిస్తామన్నారు.

రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-బుక్కపట్నం: రహదారి భద్రత ప్రతి ఒక్కరి పైన ఉందని ప్రమాదాల నివారించాల్సిన ఆవశ్యకత నేటితరం యువతపై ఉందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమణ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి స్థానిక తేరు కూడలి నందు ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు నియమ నిబంధనలు పాటి ంచి ప్రమాదాలు నివారించాలని అవసరం ప్రతి వాహనదారుడు నిబంధనలు పాటించాలని . జ నని డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు జీవన్, గణేష్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవికుమార్, అధ్యాపకుల దస్తగిరి, వెంకట కృష్ణయ్య, ఆనంద్ కుమార్ , వెంకటేశ్వర ప్రసాద్ , రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఐచర్ లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని కళా జ్యోతి సర్కిల్, అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం తెల్లవారుజామున 5 గంటలకు దుర్గా నగర్ కు చెందిన సత్యనారాయణ తో పాటు కుమారుడు మోహన్ కృష్ణ తమ టు వీలర్ లో స్థానిక రైల్వే స్టేషన్ కు వెళ్లే సమయంలో, అటువైపు నుంచి వస్తున్న ఐచర్ లారీ టూవీలర్లను ఢీకొనడంతో, సత్యనారాయణ (48) కు ఎడమ కాలు తీవ్రంగా గాయం తగలడంతో రక్తస్రావం జరిగింది. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం కేసు నమోదు చేసుకుని, లారీని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించండి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఎస్సీ వర్గీకరణకు బిజెపి రాష్ట్ర పార్టీ నేతలకు తెలపాలని కోరుతూ బుధవారం బిజెపి పట్టణ కార్యదర్శి రాప్తాడు రాముకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి, బూదెప్ప లు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలన్నారు మాదిగ గజ్జల రామాంజనేయులు, బండారి రామాంజనేయులు, గంగప్ప గారి తిరుమలేశు, తిప్పేపల్లి నారాయణ, సాకే నల్లప్ప, సుధాకర్ పాల్గొన్నారు.

నగర సంకీర్తనలు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: భగవంతుని కృప కొరకు, చక్కటి మనశ్శాంతి కొరకు నగర సంకీర్తనలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు టీటీడీ ధర్మాచార్యులు నక్కల వెంకటేశు, వెంకటరమణ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం పట్టణంలో వివిధ ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో నగర సంకీర్తనలు కొనసాగుతున్నాయని, భక్తాదులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు భక్తి భావాన్ని చాటుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ భక్తిని చాటుకుంటున్నారని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మహిళలు ఉదయం ఆటోలో ఊర బాయి పంచాయతీలోని మారిశెట్టిపల్లికి కూలి పనులు వెళ్తున్న ఆటోను ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఎనిమిది మంది మహిళలకు గాయాలు అయ్యాయి. కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులలో రాధమ్మ అనే మహిళకు కాలు విరిగి తీవ్రంగా గాయపడడంతో వైద్యుల సూచన మేరకు తిరుపతి సిమ్స్ కు తరలించారు. మరో మహిళ సాలెమ్మకు చెయ్యి విరిగి తీవ్రంగా గాయపడంతో కదిరి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. మిగిలిన 6 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి.

అదుపు తప్పి కారు బోల్తా

విశాలాంధ్ర - అగళి : మండల పరిధిలోని హుల్లేకేరా గ్రామసమీపంలో జాతీయ రహదారి పై అదుపుతప్పి కారు బోల్తా పడిన సంఘటన బుధవారం చోటుచేసుకొంది. వివరాలకేళితే బుధవారం తెల్లవారు జామున కర్ణాటక ప్రాంతం శిర నుంచి అగళిమీదుగా రోళ్ల మండలం రత్నగిరి వైపు వెళ్లుతున్న కారు హుల్లేకేరా గ్రామసమీపంలోని జాతీయ రహదారి పై అదుపు తప్పి కల్వర్టు ను డికొని పల్టీలు కొట్టి రోడ్డు కు కుడి వైపు గుంతలో పడింది. కారు లో డ్రైవర్ ఒక్కరే వున్నారు.

ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రేమించిన యువతి తనకు దక్కలేదని, ప్రేమ విఫలం కావడంతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. సిఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల మండలంలోని పాలసముద్రం గ్రామానికి చెందిన పి. చెన్నప్ప కుమారుడు పి. ప్రభాకర్ (24) ఒక అమ్మాయి తో ప్రేమలో పడి ప్రేమ విఫలం కావడంతో గత పది రోజులుగా ఎవరితో మాట్లాడకుండా ఒంటరిగా ఉంటూ జీవితంపై విరక్తి చెంది తను కాపురం ఉంటున్న ఇంటిలో పైకప్పుకు తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడినట్లు తెలిపారు. తండ్రి చెన్నప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర-కొత్తచెరువు: వైస్ ఎంపీపీ సరళ భర్త దండగల రామచంద్ర పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. బుధవారం సాయంకాలం పుట్టపర్తి ఎమ్మెల్యే డి. శ్రీధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను ఆమెను పరామర్శించి మీరు ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వము అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, దాల్మిల్, సూరి, వాల్మీకి శంకర్, నాగరాజు, షాజహాన్, పెయింటర్ కేశవ, మధు పూజారి, పెద్దన్న, వెంకట్రాముడు, బళ్లారి బాబు, ఆంజనేయులు, కృష్ణమూర్తి, కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఆరేళ్ల బాలికపై అత్యాచారయత్నం

విశాలాంధ్ర-రొద్దం:మండల పరిధిలోని శేషాపురం గ్రామంలో ఆరేళ్లబాలికపై గ్రామానికి చెందిన 44వయసు ఉన్న వ్యక్తి అత్యాచారయత్నం చేశాడని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టారు. నిందితుడు పరారీ లో ఉన్నట్లు సమాచారం.

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని సిరికల్చర్ కార్యాలయం ముందు మధ్యప్రదేశ్ నుంచి ధర్మవరం నకు బ్రతుకు తెరువు నిమిత్తం వచ్చి రగ్గులు వ్యాపారం చేస్తున్నటువంటి వారి షాపు అనుకోకుండా మంగళవారం అర్ధరాత్రి సమయంలో షార్ట్ సర్క్యూట్ తో రగులు అన్నీ కూడా పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అవార్డు కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ సంఘటన స్థలానికి చేరుకొని, బాధితులను పరామర్శించి, ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు వారికి తక్షణ సహాయంగా పదివేల రూపాయల నగదును అందజేశారు.

వాహనదారులకు అవగాహన

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని బుధవారం ఎస్సై రమేష్ బాబు వారి పోలీసు సిబ్బంది కలసి రోడ్డు భద్రత వారోత్సవాలలో బాగముగా వాహన దారులకి ఆపి వారి డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ ఖచ్చితముగా కలిగి వుండాలి .ప్రతి ఒక్కరూ వెంటనే ఇన్సూరెన్స్ మరియు లైసెన్స్ చేసుకోవాలని తెలియ చేయడమైనది.

ఇళ్ల నిర్మాణాలకు రూ. 5లక్షలు ఇవ్వాలి

విశాలాంధ్ర-సోమందేపల్లి: జగనన్న ఇళ్లకు రూ. 5 లక్షల మంజూరు చేయాలని లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టామని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ తెలిపారు. సోమందేపల్లి మండలం లోని చాకర్లపల్లి గ్రామ వద్ద ఏర్పాటు చేసిన జగనన్న కాలనీ లో బుధవారం సందర్శించి లబ్ధిదారులతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న కాలనీలో పేరుతో నిర్మిస్తున్న కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించలేదని, ఇళ్ల నిర్మాణాలు చేపట్టడానికి లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు రూ.1,80,000 ఏమాత్రం సరిపోదని, లబ్ధిదారులు అప్పులు చేసుకుని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండలంలోని చాకర్లపల్లి గ్రామం వద్ద జగనన్న ఇల్లా పట్టాలు ఇచ్చిన వారితో మాట్లాడి మీకు ఇచ్చినటువంటి ఇంటి మొత్తం రూ.1,80,000 సరిపోతుందా అని అడగగా లబ్ధిదారులు ఆ మొత్తం సరిపోదని తెలిపారు. కావున లబ్ధిదారులకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో సంతకాలు సేకరించారు. ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంతకాల సేకరణ చేపడతామని, 30వ తేదీన లబ్ధిదారులతో మండల, నియోజకవర్గ ,జిల్లా కేంద్రాల్లో బాధితులతో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని, అనంతరం ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా నిర్వహిస్తామని, అప్పటికి జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేయకపోతే ఫిబ్రవరి 22న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో మహా ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుల్లాయప్ప, మండల సిపిఐ నాయకులు వెంకటేష్ ,చాందు, రాఘవ, అల్లా బాకాష్ ,మరియు జగనన్న కాలనీ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఓబుల దేవర చెరువు: ఓడి చెరువు మండల కేంద్రంలో బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ జగనన్న ఇంటి నిర్మాణానికి గాను ప్రస్తుతం ఒక లక్ష ఎనబై వేలు ఇస్తుందని, ప్రస్తుత కాల పరిస్థితుల్లో ఆ నిధులు అలాగే జగనన్న కాలనీలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, కూడా వారి సందర్భంగా డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పూల శ్రీనివాసులు, మండల సిపిఐ కార్యదర్శి చలపతి నాయుడు, మండల సిపిఐ నాయకులు రామాంజనేయులు, కృష్ణారెడ్డి, రవి ప్రసాద్, అక్కులప్ప నాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఏపీలో ఫిబ్రవరి 22న విజయవాడలో నిర్వహించే మహాధర్నా ను విజయవంతం చేయాలని బుధవారం పుట్టపర్తి నియోజకవర్గం సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సీపీఐ కాలనీలో సీపీఐ పోరుబాట మహా ధర్నా గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 17 నుంచి 30 వరకు సంతకాల సేకరణ, జనవరి 30న రౌండ్ టేబుల్ సమావేశాలు, ఫిబ్రవరి 6న కలెక్టరేట్ల వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. మండల సిపిఐ కార్యదర్శి చంద్ర, సహాయ కార్యదర్శులు వెంకటరమణ, రమణ సీనియర్ నాయకులు ఆయాసాబ్, కార్యకర్తలు ఆదిలక్ష్మి ,జానకి, గంగ రత్నమ్మ ,రామలక్ష్మి ,సరస్వతి, కిష్టమ్మ, లక్ష్మీదేవి, అంజప్ప, గంగప్ప, చంద్ర పాల్గొన్నారు.

ధర్మవరంటౌన్: నేడు ప్రభుత్వం చేపడుతున్న జగనన్న ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింక చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిపిఐ ఆధ్వర్యంలో జనవరి 17 నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు జరిగే సిపిఐ పోరుబాట పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వెంకటస్వామి, కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతులయ్య, నాయకులు భుజంగం, శ్రీధర్, సురేష్, మల్లికార్జున, శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

విశాలాంధ్ర-పుట్టపర్తి : టిడిపి వ్యవస్థాపకుడు సంక్షేమ పథకాల ఆద్యుడు ప్రజల్లో నిలిచిన ఎన్ టి ఆర్ ఆశయాలను కొనసాగిస్తామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఎన్ టి ఆర్ 27వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి పలువురు రక్తదానం ఇచ్చారు. టిడిపి నాయకులు రత్నప్ప చౌదరి, బొమ్మయ్య, మహమ్మద్ రఫీ, సామ కోటి ఆదినారాయణ, అంబులెన్స్ రమేష్ తో పాటు ఆరు మండలాల కన్వీనర్లు పార్టీ అనుబంధ సంస్థల నాయకులు పాల్గొన్నారు.

కదిరి: దివంగత నేత,టిడిపి వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ వర్ధంతిని కదిరి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, వేమారెడ్డి కోడలి వద్ద ఎన్ టి ఆర్ విగ్రహాలకు మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,కంది కుంట కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధర్మవరంటౌన్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ఆశయ సాధనాలకు అందరూ కృషి చేయాలని టిడిపి నాయకులు కమతం కాటమయ్య ,పని కుమార్, బోయ రవిచంద్ర, పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్వర్గీయ ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. అనంతరం పాండురంగ స్వామి గుడి వద్ద, కొత్తపేట, పల్లవి థియేటర్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి చెన్నూరు విజయ్ చౌదరి, బిబి, తిరుమలేశు, గొట్లూరు శీనా, భీమినేని ప్రసాద్ నాయుడు, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మారుతి స్వామి, తోట వాసుదేవా, సురేష్, ఎన్.బి.కె ఫ్యాన్స్ అధ్యక్షులు ఈశ్వరయ్య, అధిక సంఖ్యలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమడగూరు:. స్థానిక మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ వర్ధంతిని మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రామచంద్ర, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాజారెడ్డి, వడ్డెర మండల అధ్యక్షుడు కిష్టప్ప, గువ్వలపల్లి మాభు, ఆది, దొడ్డం నరసింహమూర్తి, తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమాడ: బుధవారం మండల కేంద్రము లోని ఎంపీడీఓ కార్యాలయవరణంలో వున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. మండల కన్వీనర్ శంకర్నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు,, అబ్బాస్, మంజునాథరెడ్డి, బాలిరెడ్డి, వీరుపాక్షిరెడ్డి, ఏపీ కేశవరెడ్డి, పద్మనాబారెడ్డి, నిజాంవాలి, సుబ్బరాయుడు, విష్ణు,రాము, నరసిం హులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నేకొత్తపల్లి: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా జరుపుకున్నారు . మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రి యందు బ్రెడ్డును, పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ మహిళా నాయకురాలు రామసుబ్బమ్మ, టిడిపి అఖిల గాండ్ల దేవ తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు గార్లదిన్నె భాస్కర్, న్యామద్దల కిష్టప్ప, టిడిపి పవన్, నాని, చెన్నకేశవ గౌడ్, భార్గవ్ గౌడ, మండల వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రొద్దం: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బుక్కపట్నం: మాజీ ముఖ్యమంత్రి టిడిపి పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి , ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షురాలు యశోద రాయుడు తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్ , నాయకులు కాయగూరల చంద్ర , మాజీ ఎంపీపీ బాలు , వెంకట రాముడు, సయ్యద్ బాషా, శ్రీరాములు , కిష్టా , వాజిద్ , సుధీర్ ,మంజునాథ్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అగళి : స్వర్గీయ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ఘనంగా జరుపుకొన్నారు. మండలకేంద్రంలోని ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జడ్పిటిసి సభ్యులు ఉమేష్, మండల కన్వీనర్ కుమార్ స్వామి, ఇరిగేపల్లి శ్రీనివాస్, మాజీ సర్పంచులు శివకుమార్, రవికుమార్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మండల ఎస్సీ సెల్ నాయకుడు బూత రాజు, రాజన్న, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

కొత్తచెరువు: కొత్తచెరువులో టిడిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బుక్కపట్నం రోడ్డు నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, పుట్టపర్తి నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు వైవి మురళి, టిడిపి నాయకులు ఎస్ వెంకటరమణ అప్ప, మారుతీ రెడ్డి, నాగేందర్ ప్రసాద్, గాజుల చంద్రమోహన్, బోయ రాజు, కిరణ్, ఎస్ వంశీ, కిషోర్, ఆలకుంట శ్రీనివాసులు, కేసప్ప, సుధాకర్ ,బైరాపురం సర్పంచ్ రవికుమార్, రామచంద్ర, సైకిల్ షాప్ బాబా, షర్ఫుద్దీన్, ఇనైతుల్లా పాల్గొన్నారు.

పెనుకొండ: పెనుకొండ పట్టణంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బి కె పార్థసారథి ఆధ్వర్యంలో పెనుకొండలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెదేపా రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ. అనంతరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా సవితమ్మ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద 100 టెంకాయలు కొట్టిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పార్థసారథి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాలుగొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలో సిపిఐ పార్టీ విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న కాలనీలంటూ లబ్ధిదారులకు ఇల్లు కట్టి, తాళాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాత్రం కేవలం లక్ష 80 వేలు రూపాయలు ఇస్తాము. మీరే ఇండ్లు కట్టుకోమని చెప్పటం సరైన పద్ధతి కాదని, ప్రతి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయాలని, ఈ నెలరోజుల పాటు పెద్ద ఎత్తున జగనన్న లేఅవుట్ల సమస్యల పైన, టిట్కో ఇండ్ల సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం సిపిఐ పార్టీ నూతన ప్రధాన కార్యదర్శిగా కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మాజీ కౌన్సిలర్ ఆసియా భాను, ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులుగా చంద్రశేఖర్ రెడ్డి, బాబు, చలపతి, పక్కృధీన్, గంగాధర్, కృష్ణ, రాధమ్మ, శ్రీరాములు, నరసింహమూర్తి, లను ఎన్నుకున్నారు. నూతన నాయకత్వం మాట్లాడుతూ, గతంలో మాద్రి హిందూపురం పట్టణంలో పెద్ద ఎత్తున ప్రజల సమస్యల పై రాజీలేని పోరాటాల నిర్వహించి, ప్రజల మద్దతు కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన, పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకత్వానికి వారు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమమే వైసీపీ లక్ష్యం

విశాలాంధ్ర-గోరంట్ల: అభివృద్ధి సంక్షేమమే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని గతం లో ఎన్నడూ జరగని విధంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని పెనుకొండ శాసనసభ్యులు మాల గుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం వెంకటరమణ పల్లి పంచాయతీలో గల వెంకటరమణ పల్లి, నల్లన్న పల్లి, పెరుమాళ్ళపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే శెట్టి చిన్నంపల్లి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి పూలమాలలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీ నిమ్మల కృష్ణప్ప స్వగ్రామమైన పెరుమాళ్ళపల్లిలో సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలగుండ్లకు బాణాసంచా పేల్చి యాపిల్ పండ్ల హారంతో శాలువలతో ఘనంగా స్వాగతం పలికారు. దీంతో గ్రామ గ్రామాన మాల గుండ్లకు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాల గుండ్ల గడపగడపకు వెళ్లి అక్క చెల్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకుని గత మూడు నెలలు కుటుంబాలకు అందిన లబ్ధిని వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, సర్పంచ్ అశ్వర్థ రెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, ఏవో మహబూబ్ బాషా, ఏఈ కృష్ణ శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ జగదీష్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, కొండల రాయుడు, వైశాలి జయశంకర్ రెడ్డి, ఉమా శంకర్ రెడ్డి లక్ష్మీనరసప్ప ఉపసర్పంచ్ రాజారెడ్డి, రంగారెడ్డి, మిక్సర్ కృష్ణారెడ్డి, ముసలి రెడ్డి శంకర్ రెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి,బుల్లెట్ బాబు,రాజేంద్ర ప్రసాద్, ఆర్ వెంకటరెడ్డి, తులసి కుమార్, అతావుల్లా, మాజిద్,హిదాయతుల్లా, సీఐ సుబ్బరాయుడు,సమర సింహారెడ్డి,జొన్న ఆంజనేయులు,బాబూ నాయక్, శ్యాంసుందర్ రెడ్డి తో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా స్థానిక మండల వ్యవసాయ అధికారి నివేదిత బుధవారం ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసాకేంద్రాలకు యూరియ రెండు, మూడు రోజుల్లో సరఫరా చేసే విధంగా చర్యలుచేపట్టామని, దుకాణదారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువు లుఅమ్మాలని రైతులకు ఎక్కువ రేట్లుగా అమ్మిన సదరు దుకాణం దారిని నిల్వలుసీజ్ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు చేపడతామని తెలియజేశారు. వ్యవసాయ సహాయ అధికారి అంజాద్ భాష పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నందు బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27 వర్ధంతి సందర్భంగా మరియు శతజయంతోత్సవాల్లో భాగంగా నియోజకవర్గం స్థాయిలో ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వహకా కార్యదర్శి సవితమ్మ. మొదట ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ దాదాపు నెలరోజుల పాటు 50 టీంలో ఆడుతాయని, గెలిచిన విజేతకు 50వేల 116 రూపాయలు మరియు రన్నర్ కు 30 వేల 116 రూపాయలు ఇస్తామని తెలియచేసారు.

DHARMAVARAM MUNICIPALITY
IFB Tender Notice No.245/General/E1/2022-23
'e' procurement Tender Notice No. 245 With value of work Rs.11.20 Lakhs under General Funds 2022-23. Details of name of work, Tender document, Eligibility Criteria, Bid Submission & price bid opening date and EMD details etc., Maybe seen on 'e' procurement website - https://tender.apeprocurement.gov.in
Commissioner, Dharmavaram Municipality